3 వేలతో ఏడాది టోల్ పాస్.. కేంద్రం యోచన
వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయకున్నా ఫోన్ హ్యాక్!
కర్ణాటకలో బర్త్, డెత్ సర్టిఫికెట్ల చార్జీలు పెంపు
వలసల విధానంపై కొత్త చట్టం: భారత్
బంగ్లాలో అల్లర్లు.. బంగబంధు ఇంటికి నిప్పు
....లోపలి పేజీల్లో

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 7.2.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 223 || వెల (Price) రూ.6.50 | దశమి

శుక్రవారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 6-14. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: దశమి రాత్రి 9-26 వరకు. నక్షత్రం: రోహిణి సాయంత్రం 6-40 వరకు. వర్జ్యం: ఉదయం 10-56 నుంచి పగలు 12-28 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 12-08 నుంచి పగలు 1-41 వరకు. రాహుకాలం: ఉదయం 11-04 నుంచి పగలు 12-30 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-04 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-53 నుంచి పగలు 1-38 వరకు. అమృతకాలం: పగలు 3-34 నుంచి సాయంత్రం 5-07 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

కాళేశ్వరం నీళ్లిచ్చి ఆదుకోండి

నీటి కోసం రైతుల భిక్షాటన

కాళేశ్వరం ప్యాకేజీ-15 ద్వారా చెరువులు నింపి పొలాలకు నీళ్లివ్వాలని రైతులు నిరసన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల రైతులు కొద్దిరోజులుగా సాగునీటి కోసం ఆందోళనలు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో గురువారం మండల కేంద్రంలో రైతు జేఏసీ ఆధ్వర్యంలో భిక్షాటన చేశారు. -రాజాపేట

ఎండిన చేను.. గుండె పగిలిన రైతు

సిద్దిపేట, యాదాద్రి జిల్లాల్లో ఇద్దరు రైతుల ఆత్మహత్య

దార నాగరాజు

పెసరు అశోక్‌రెడ్డి

ఇప్పటికి రాలిన మట్టిపూలు 420

- అప్పులకు జడిసి తనువు చాలించిన అశోక్‌రెడ్డి
- రుణబాధతో పొలంలోనే ఉరేసుకున్న నాగరాజు

గజ్వేల్/మోత్కూరు, ఫిబ్రవరి 6 : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం రాగిబావి గ్రామానికి చెందిన పెసరు అశోక్‌రెడ్డి (54) 3 ఎకరాల్లో వరి సాగు చేశాడు. ప్రభుత్వ పెట్టుబడి సాయం వస్తుందన్న ఆశతో రూ.2 లక్షలు అప్పు తెచ్చాడు. పెట్టుబడి సాయం అందక అప్పులు భారమయ్యాయి. ఎండలు ముదురుతుండటంతో బోరు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. సాగు నీళ్లు అందక వరి ఎండి పోతున్నది. అప్పుల ఎలా తీర్చాలో తెలియక ఆవేదనకు గురైన అశోక్‌రెడ్డి ›10వ పేజీలో

ప్రాణం తీసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితా

- ఇల్లు కాలిపోయిందని, తనకు ఇల్లు కేటాయించాలని కోరినా లెక్కచేయని ప్రభుత్వం
- గత నెల గ్రామ సభలో పురుగుల మందు తాగిన దళితుడు నాగయ్య
- ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి
- నాగయ్యది ప్రభుత్వ హత్యే: మాజీమంత్రి ఎర్రబెల్లి ›13
- కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి: పెద్ది సుదర్శన్‌రెడ్డి

కాంగ్రెస్ ద్వంద్వనీతి

కుల లెక్కలు రెండు నాల్కలు

నాడు 1.13% తేడా తప్పే

నేడు 3.1% ఉన్నా ఒప్పేనట

- 2011లో సామాజిక, ఆర్థిక కులగణన
- కులాలు, ఉపకులాలు, గోత్రనామాల ఆధారంగా దేశవ్యాప్తంగా లెక్కల సేకరణ
- 1.13 % డాటా తేడాను సాకుగా చూపి నివేదిక వెల్లడించని నాటి యూపీఏ ప్రభుత్వం
- నేడు 3.1% ప్రజల్ని సర్వేచేయని రాష్ట్ర సర్కార్
- పైగా 96.9% డాటా శాస్త్రీయమని వాదన
- సామాజికవేత్తలు, కులసంఘాల ఆగ్రహం
- 100% లెక్కలు తీయాల్సిందేనని డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి6 (నమస్తే తెలంగాణ): 'ఎన్నిక ఎన్నికకు ఒక రీతి.. రాష్ట్రానికో నీతి.. ఇదీ కాంగ్రెస్ విధానం! మాట మీద నిలబడని నైజం.. అధికారమొక్కటే లక్ష్యం.. అడ్డగోలుగా హామీలు ఇవ్వడం.. ఆపై వాటిని అటకెక్కించడం.. ఇదే కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా అనుసరిస్తున్న సూత్రం! అందుకు తాజాగా కాంగ్రెస్ సర్కారు నిర్వహించిన కులగణన సర్వే, ఆ నివేదికలో వెల్లడించిన గణాంకాలే నిలువెత్తు నిదర్శనం' అంటూ నెటిజన్లు, రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాంగ్రెస్ ద్వంద్వనీతి అనుసరిస్తున్నదంటూ సోషల్‌మీడియా వేదికగా తూర్పారపడుతున్నారు. దశాబ్దాలుగా బీసీలను దగా చేయడమేగాక, ఇప్పుడు గణాంకాలను తగ్గించి వంచిస్తున్నదని మండిపడుతున్నారు. 100% సర్వే చేయకుండానే సర్వే పూర్తయిందంటూ చేతులు దులుపుకుంటున్నదని విమర్శిస్తున్నారు. ఓబీసీ కుల సంఘాల ఒత్తిడి, దశాబ్దాల పోరాటాల ఫలితంగా 2011లో ›2వ పేజీలో

కులగణనలో కాంగ్రెస్ కుట్ర

అశాస్త్రీయ సర్వే ఎంతమాత్రమూ చెల్లదు

'నమస్తే తెలంగాణ'తో వకుళాభరణం ›2

నిధుల్లేవ్.. పనుల్లేవ్

ఆర్థిక స్థితి బాగోలేదు.. ఇప్పట్లో ఇవ్వలేం

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు పార్టీ పెద్దల ఝలక్

సీఎల్పీలో నిధుల కోసం ఎమ్మెల్యేల పట్టు

ఆ ఒక్కటీ అడగొద్దంటూ సర్కార్ సంకేతం

రాష్ట్ర ఆర్థిక స్థితిపై భట్టి సుదీర్ఘ ప్రజెంటేషన్

పథకాల్లో కోతలపై ప్రజలు కోపంతో ఉన్నారు

గ్రామాల్లోకి వెళ్లాలంటేనే భయమేస్తున్నది..

పార్టీ పెద్దల తీరుపై మండిపడ్డ శాసనసభ్యులు

సర్పంచ్‌ల ఏకగ్రీవ బాధ్యత ఎమ్మెల్యేలదే: సీఎం

రాజకీయ వ్యూహరచన సమావేశం.. రాష్ట్ర ఆర్థికస్థితిపై అవగాహన కార్యక్రమంగా మారింది. స్థానిక ఎన్నికలకు సమాయత్తం చేద్దామని పెట్టుకున్న పార్టీ భేటీ.. ఆవేదన సభగా ముగిసింది. గురువారం ఎంసీహెచ్చార్డీలో నిర్వహించిన సీఎల్పీ భేటీకి ఫిరాయింపు నేతలు హాజరుకాకపోగా 8 మంది సొంతపార్టీ ఎమ్మెల్యేలూ డుమ్మా కొట్టారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 6(నమస్తే తెలంగాణ): కాంగెస్ శాసనసభాపక్ష సమావేశం (సీఎల్పీ)లో ప్రభుత్వ పెద్దల తీరుపై పలువురు ఎమ్మెల్యేలు తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. 'మీరు పనులు అడగొద్దు.. మేం నిధులు ఇవ్వలేం' అని ప్రభుత్వ పెద్దలు తేల్చి చెప్పడంతో, 'మీకేం మీరు ఇక్కడ బాగానే చెప్తారు. మేం ఊర్లలోకి వెళ్లాలంటేనే భయపడుతున్నం.. జనం ఎక్కడిక్కడ నిలదీస్తున్నరు' అని పలువురు ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సర్పంచ్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులతో గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో సీఎల్పీ సమావేశం నిర్వహించింది. ఈ భేటీలో పలు రాజకీయ అంశాలపై భవిష్యత్ ప్రణాళికను రూపొందించాలని భావించింది. అయితే, దీనికి హఠాత్తుగా ఆర్థిక అంశం తోడైంది. రాజకీయాలు చర్చించాల్సిన సీఎల్పీ సమావేశంలో ›11వ పేజీలో

ష్.. సుప్రీం చూస్తున్నది!

సీఎల్పీ భేటీకి రాని 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలు

సుప్రీంకోర్టులో అనర్హత కేసు విచారణ నేపథ్యంలో డుమ్మా

ఎంసీహెచ్చార్డీ వరకు వచ్చి చాటుగా వెళ్లిపోయిన ఇద్దరు ›11

తెల్లం, కాలె యాదయ్యలను పంపించేసిన కాంగ్రెస్ నేతలు

ఎంసీహెచ్చార్డీ వద్ద ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, తెల్లం వెంకట్రావ్

ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో పార్టీ పార్లమెంటరీ పక్షనేత సురేశ్‌రెడ్డి, ఎంపీలు రవిచంద్ర, దామోదర్‌రావు, మాజీ మంత్రి సబిత, ఎమ్మెల్యే సంజయ్, నేతలు వినోద్‌కుమార్, బాల్క సుమన్, వాసుదేవరెడ్డి తదితరులు

రాష్ట్రాల హక్కులు కాలరాయొద్దు

- యూజీసీ నిబంధనలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం
- సెర్చ్ కమిటీ బాధ్యతలు గవర్నర్లకివ్వడం సరికాదు
- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందే
- ఉప ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నరు
- మిడ్‌మానేర్ మీదుగా రైల్ కమ్ రోడ్ బ్రిడ్జి వేయాలి
- ఢిల్లీలో కేంద్రమంత్రులతో కేటీఆర్ బృందం భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్ర పరిధిలోని అంశాలను కేంద్రం తీసుకోవడం సరికాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు స్పష్టంచేశారు. రాష్ట్ర యూనివర్సిటీల వైస్‌చాన్సలర్ల నియామకానికి సెర్చ్ కమిటీల ఏర్పాటు బాధ్యతను గవర్నర్లకు ›3వ పేజీలో

'రెవెన్యూ' అక్రమాలపై అనిరుధ్‌రెడ్డి ఫిర్యాదు

సీఎల్పీ భేటీకి ఫైళ్లు పట్టుకొచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే

ఓ మంత్రి కబ్జాలపై డాక్యుమెంట్లని సమాచారం

ఆయనతో ప్రత్యేకంగా మాట్లాడిన దీపాదాస్

పటాన్‌చెరు సీలింగ్ భూమి కబ్జాపై ఫిర్యాదు ›11

రహస్యభేటీపై వివరణ ఇచ్చినట్టు సమాచారం

సచివాలయంలోకి నకిలీ ఉద్యోగులు

కొంపెల్లి అంజయ్య అనే మరో నకిలీ ఉద్యోగి అరెస్టు

తహసీల్దార్‌గా ఫేక్ ఐడీ కార్డు, కారుపై స్టిక్కర్

వారం రోజుల వ్యవధిలోనే రెండో ఘటన ›9

రికార్డు స్థాయికి విద్యుత్తు డిమాండ్

ఒక్కరోజే 15,752 మెగావాట్లుగా నమోదు

వేసవి ప్రారంభంలోనే పెరుగుతున్న ఎండలు

32 డిగ్రీలు దాటిన గరిష్ఠ ఉష్ణోగ్రత ›13

ఉరేసుకున్న గురుకుల విద్యార్థిని

బాలానగర్ పాఠశాలలో ఘటన ›13

జూన్ 1న ఎడ్‌సెట్

జూన్ 11 నుంచి పీఈసెట్ ›9

ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల